'ఐటీఐ'లో ప్రవేశాలకు ఆహ్వానం

సిరిసిల్ల రూరల్, మే 18: ఐటీఐలో మొదటి విడుత ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సిరిసిల్ల ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ కనకయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి విడుత అడ్మిషన్ల కోసం జూన్ 10లోగా గడువు ఉందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో (http://iti.telangana.gov.in) దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఐటీఐ సిరిసిల్ల కళాశాలలో ఎలక్ట్రిషన్, ఫిటర్, మోటర్ మోకానిక్ వెహికిల్, వెల్డర్, డీఎం సివిల్, మెకానిక్ డీజీల్ ట్రేడ్‌లలో అవకాశం ఉందన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సిరిసిల్ల టౌన్, మే 18: సిరిసిల్ల పట్టణంలో ఆదివారం 11కేవీ లైన్ నిర్వహణ పనుల కారణంగా ఉదయం 7నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సెస్ ఏఈ మధుకర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక వెంకంపేట, పాతబస్టాండ్, సంజీవయ్యనగర్, ఆటోనగర్, ఆసిఫ్‌పుర, అశోక్‌నగర్, అనంతనగర్, అంబికానగర్, కోర్టు ఏరియా, సర్దార్‌నగర్, శాంతినగర్, బీవైనగర్, మార్కెట్ యార్డు ఏరియా, గణేశ్‌నగర్, కలెక్టరేట్ ఏరియా, రగుడులో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, మా క్లయింట్ జెట్టి లక్ష్మీరాజం, S/o రాజయ్య H.No. 1-34 గ్రామం గుండారం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గార్లు రాచర్ల గొల్లపల్లి గ్రామంలో గల Door No. 1-18, Survey No. 462/A 100 Sqr. yards, 636 స్క్వేర్‌ఫీట్ల RCC షాప్ గల దానిని రాచకొండ కమల W/o శివాజి గారి నుండి రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెంబర్ 4096/2009 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి దస్తావేజు యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెంబర్ 1623/1983 గలది పోయినదని, మా క్లయింట్ జెట్టి లక్ష్మీరాజం, S/o. రాజయ్య గారు తెలిపారు. కావున ఇట్టి దస్తావేజు దొరికిన వారు పై చిరునామాలో గల నా క్లయింట్‌కు గాని లేదా క్రింది చిరునామాలో గల వారికి అందజేయగలరు, మరియు ఇట్టి దస్తావేజులపై గానీ, పై ప్రాపర్టీపై గాని ఎవరికైన అభ్యంతరాలు ఉన్నయెడల వ్రాతపూర్వక ఆధారములతో 7 రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలియజేయగలరు. గడువు తదుపరి వచ్చిన అభ్యంతరములు చెల్లనేరవు.

తేది. 18-5-2024

ఇట్లు: సం/- **లాల బాలయ్య,** అడ్వకేట్
H.No. 1-28, గుండారం గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా. Cell: 63020 63688.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All

CHANGE OF NAME

★I, KALAGIRI MOUNIKA, D/o. Kalagiri Bhoomanna, R/o. 2-22/2, Ramajipet, Raikal, Jagityal, TS. I have Changed after Marriage My Name as AILNENI MOUNIKA, W/o. Ailneni Rajkumar.
NT-334204

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

గ్రూప్-1 ప్రిలిమినరీని పకడ్బందీగా నిర్వహించాలి

- టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి
- వీసీ ద్వారా అధికారులతో సమీక్ష

వీసీకి హాజరైన కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్‌మహాజన్, అధికారులు

కలెక్టరేట్, మే 18: జూన్ 9న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ ఎం మహేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 563 గ్రూప్-1 పోస్టులకు ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిందని, జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీ నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. కేంద్రాల్లో అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా, పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పొరపాట్లు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షలు సజావుగా నిర్వహించే దిశగా కలెక్టర్లను చీఫ్ కోఆర్డినేటింగ్ అధికారులుగా, అదనపు కలెక్టర్లను అదనపు కోఆర్డినేటింగ్ అధికారులుగా నియమిస్తున్నామన్నారు. కేంద్రాల్లో అభ్యర్థులకు వసతులు కల్పించాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని నియమించాలన్నారు. కలెక్టర్ అనురాగ్‌జయంతి మాట్లాడుతూ, జిల్లాలో 4,699మంది అభ్యర్థుల కోసం 15 కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లను ఏర్పాటు చేశామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ అఖిల్‌మహాజన్, అదనపు కలెక్టర్ పీ గౌతమి, ఏఎస్పీ చంద్రయ్య పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మాట్లాడుతున్న శాతవాహన యూనివర్సిటీ వీసీ మల్లేశ్ ● ఎస్‌యూ వీసీ మల్లేశ్

వేములవాడ రూరల్, మే 18: విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని శాతవాహన యూనివర్సిటీ వీసీ మల్లేశ్ పేర్కొన్నారు. వేములవాడ మండలం అగ్రహారం డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆర్థిక సహకారం, కళాశాల అకాడమిక్ ఆధ్వర్యంలో అకాడమిక్ ఫెస్టివల్, బంగారు పతకాల ప్రదానోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీసీ మల్లేశ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి రోజుకూ కనీసం ఐదు నుంచి ఆరు గంటలు సాధన చేస్తే లక్ష్యాన్ని చేరుకోగలరన్నారు. రానున్న పీజీ ప్రవేశ పరీక్షల్లో విజయం సాధించేలా సన్నద్ధం కావాలన్నారు. అనంతరం అకాడమిక్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు పున్నశాస్త్రి, సనా, అరుణ్, మేహ, నందిని, రేవతి, రిషింద్ర, కేజీయా, రజిత, సౌజన్య, సౌమ్య, భార్గవి, రాజు, రఘుప్రసాద్‌కు బంగారు పథకాలు అందించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్, టీజీసీజీటీఏ ప్రధాన కార్యదర్శి కడారి సురేందర్‌రెడ్డి, ఆకాడమిక్ కోఆర్డినేటర్ మధురాజేశ్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు రాధాకృష్ణమాచార్యులు, కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

అర్బన్ బ్యాంకు ఎన్నికలకు నోటిఫికేషన్

సిరిసిల్ల టౌన్, మే 18: జూన్ 6న సిరిసిల్ల అర్బన్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 27 నుంచి 29 వరకు నామినేషన్ల స్వీకరణ, 30న నామినేషన్ల పరిశీలన, 31న గుర్తులు ప్రకటించనున్నారు. జూన్ 6న ఉదయం 7నుంచి మధ్యాహం ఒంటి గంట వరకు ఎన్నిక జరుగనున్నది. అదే రోజు సాయంత్రం 6గంటలకు ఓట్ల లెక్కింపు ఉంటుంది.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

ఇల్లంతకుంట, మే 18: వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. వర్షాలు కురుస్తున్నందున రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు.

చిరుత దాడిలో దుడ్డె మృతి

రుద్రంగి, మే 18: చిరుత దాడిలో దుడ్డె మృతి చెందిన ఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. రుద్రంగికి చెందిన రైతు చిట్టపు రంగంగాధర్ గ్రామ శివారులోని గోరిలాల్వ నల్లగుట్ట ప్రాంతంలోని తన పొలం వద్ద గుడిసెలో శుక్రవారం రాత్రి దుడ్డెను కట్టేసి ఇంటికెళ్లాడు. శనివారం ఉదయం వెళ్లి చూసేసరికి దుడ్డె చనిపోయి కని పించింది. గడిసె పరిసరాల్లో చిరుత పాద ముద్రలు గుర్తించినట్లు సదరు రైతు తెలిపారు. అటవీప్రాంతంలో సాధు జంతువులను ఉంచవద్దని, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు చెప్పారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

ముస్తాబాద్, మే18: ముస్తాబాద్, పోతుగల్ సహకార సంఘాల్లో రాయితీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏవో వెంకటేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 60శాతం రాయితీ పోను 30కిలోల బ్యాగుకు రూ.1,116 చెల్లించి తీసుకెళ్లాలని సూచించారు. సంబంధిత పట్టాదారు పాస్ బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్, ఫోన్ నంబర్ తీసుకొని విత్తనాలు పొందాలని తెలిపారు.

డీజిల్ దుర్వినియోగం విచారణ

రికార్డులను పరిశీలిస్తున్న రీజనల్ డైరెక్టర్

వేములవాడ, మే 18: మున్సిపల్ కార్యాలయంలో డీజిల్ దుర్వినియోగంపై అధికారులు శాఖపరమైన విచారణ చేపట్టారు. శనివారం ఆర్డీ షాహిద్ మసూద్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. 2022 ఆగస్టులో అప్పటి శానిటరీ ఇన్‌స్పెక్టర్ నగేశ్ రూ.8.56లక్షల డీజిల్ దుర్వినియోగం చేయగా, అప్పటి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ జరిపి దుర్వినియోగమైనట్లు గుర్తించి నగేశ్‌ను సస్పెండ్ చేశారు. రాష్ట్ర మున్సిపల్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వరంగల్ ఆర్డీ మసూద్ శాఖా పరమైన విచారణ జరిపారని తెలిసింది. ఆయన కార్యాలయంలో రికార్డులను పరిశీలించి దుర్వినియోగం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ కమిషనర్ అన్వేష్, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, తదితరులు ఉన్నారు.

రాజన్న ఆలయంలో రద్దీ

వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం శనివారం రద్దీగా కనిపించింది. వేకువజాము నుంచే భక్తులు ధర్మగుండంలో స్నానాలు ఆచరించి, కోడె మొక్కు తీర్చుకున్నారు. క్యూలైన్ల గుండా ఆలయంలోనికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు సుమారు రూ.16లక్షల ఆదాయం సమకూరగా, రాజన్నను 20వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు.

- వేములవాడ టౌన్, మే 18

ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

శతాధిక వృద్ధుడి మృతి

రామయ్య (ఫైల్)

కోనరావుపేట, మే 18: మల్కపేట గ్రామంలో శతాధిక వృద్ధుడు గెంటె రామయ్య (103) శనివారం మృతిచెందాడు. ఆయనకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. కాగా, రామయ్యను కడసారి చూసేందుకు గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం పరిశీలన

కోనరావుపేట, మే 18: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని బీజేపీ నేత చెన్నమనేని వికాస్‌రావు పరిశీలించారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనాలని, వడ్లు క్వింటాల్‌కు రూ.500బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇక్కడ సురేందర్‌రావు, పరశురాములు, వెంకటి, శ్రీనివాస్‌రెడ్డి, ఉన్నారు.

చందుర్తి, మే 18: మల్యాలలోని కొనుగోలు కేంద్రాలను సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేశ్ సందర్శించారు. ఇక్కడ నాయకులు పత్తిపాక శ్రీనివాస్, లోకోజు సతీశ్, మల్యాల లక్ష్మీనారాయణ, వెంకన్న, పుల్కం నరేశ్, నక్క రమేశ్, తదితరులు ఉన్నారు.

వేములవాడ, మే 18: పట్టణంలోని కొనుగోలు కేంద్రాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ పరిశీలించారు. ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోల కృష్ణస్వామి, పట్టణాధ్యక్షుడు, కౌన్సిలర్ సంతోష్ బాబు, రూరల్ ఎంపీపీ బండ మల్లేశం, మహేశ్, గోపు బాలరాజు, శ్రీనివాస్, శివ, తదితరులు ఉన్నారు.

వాసవీమాత జయంతి ఉత్సవాలు

వేములవాడ టౌన్, మే 18: వాసవీమాత జయంత్యుత్సవాలను వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య నిత్యాన్నసత్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేక పూజలు, కుంకుమార్చనలు, వాసవీమాత, లలితమాతా పారాయణాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు ఒడి బియ్యం, సారె, పూలు, పండ్లు , గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ సత్రం అధ్యక్షుడు బుస్స శ్రీనివాస్, మేనేజర్ మడూరి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, తదితరులు ఉన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

చందుర్తి, మే 18: ఆరు నెలలుగా పోలీసులు వేధిస్తున్నారంటూ ఓ యువకుడు పోలీస్ స్టేషన్‌లో ఆత్మహత్యకు యత్నించాడు. బాధితుడి కథనం ప్రకారం.. ఎన్గల్ గ్రామానికి చెందిన మ్యాకల జలంధర్ అదే గ్రామానికి చెందిన మల్లేశంతో ఇండ్ల స్థలాల సరిహద్దు వివాదం ఆరు నెలలుగా కొనసాగుతున్నది. గతంలోనే బాధితులు పోలీసులను ఆశ్రయించగా, గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడుకోవాలని వారు సూచించరు. దీంతో గ్రామ పెద్దల సమక్షంలో కుదిరిన ఒప్పందాన్ని విభేదిస్తూ మల్లేశం తిరిగి నవంబర్‌లో పోలీసులను ఆశ్రయించగా, తాను కట్టుబడి ఉంటానని జలంధర్ వాపోయాడు. ఈ మేరకు 10 జనవరి 2024లో సమస్య పరిష్కరించాలని కోరుతూ ఎస్పీకి ఠాణా దివస్‌లో ఫిర్యాదు చేశాడు. కొద్దిరోజులు వివాదం సర్దుమనిగి ఉండగా, నెల రోజుల నుంచి పలుమార్లు పోలీస్‌స్టేషన్‌కు పిలుస్తూ.. కేసు నమోదు చేస్తామంటూ పోలీసులు వేధిస్తున్నారంటూ గత ఏప్రిల్ 8న జలంధర్ ఎస్పీని కలిసి తమ గోడును వెల్లబోసుకున్నాడు. విచారణ చేపట్టాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. దీంతో విచారణ చేపట్టిన సీఐ ఎవరి హద్దుల్లో వారే ఉండాలని ఆదేశించారు. మళ్లీ మధ్యలో పోలీసులు తనను పోలీస్‌స్టేషన్‌కు పిలిచి సాయంత్రం వరకు ఉంచుకొని వదిలేస్తున్నారంటూ జలంధర్ శనివారం ఠాణాకెళ్లి పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్యకు యత్నించాడు. అక్కడే ఉన్న హెడ్ కానిస్టేబుల్ రంగస్వామి, తల్లి ఎల్లవ్వ, చెల్లి పావని అడ్డుకున్నారు. ఈ విషయమై ఎస్ఐ శ్రీకాంత్‌ను వివరణ కోరగా, తాను జలంధర్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించలేదని, గంగాధర్ అనే వ్యక్తి కేసు విషయంలో ఠాణాకు వచ్చి పురుగుల మందు డబ్బాతో బెదిరించాడని తెలిపారు.

హోటళ్లపై సివిల్ సప్లయ్ దాడులు

విద్యానగర్, మే 18: కరీంనగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న హోటళ్లు, మెస్‌లు, చికెన్ సెంటర్లపై శనివారం సివిల్ సప్లయ్ అధికారులు దాడులు నిర్వహించారు. నగరంలోని కోతిరాంపూర్, కట్టరాంపూర్, భగత్‌నగర్, జ్యోతినగర్, కోర్టు చౌరస్తా తదితర చోట్ల కొనసాగిన ఈ దాడుల్లో గృహ అవసరాలకు వాడుకునే సిలిండర్లను హోటళ్లు, మెస్‌లు, చికెన్ సెంటర్లలో వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఎనిమిది సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో పాల్గొన్న డీఎస్‌వో సురేశ్ రెడ్డి మాట్లాడుతూ, గృహ అవసరాలకు వాడుకునే సిలిండర్లను కమర్షియల్‌గా వినియోగంచొద్దని స్పష్టం చేశారు.

ధర్మ పరిరక్షణలో మహిళ లది కీలక పాత్ర

శంకరపట్నం, మే 18: భారతీయ ధర్మ పరిరక్షణలో మహిళలది కీలక పాత్ర అని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ సునీత పేర్కొన్నారు. శనివారం మండలంలోని కేశవపట్నం బ్రహ్మ విద్యాశ్రమంలో వీహెచ్‌పీ-మాతృశక్తి ఆధ్వర్యంలో మహిళలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లి తన సంతానానికి ఉగ్గు పాలను రంగరించి వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేస్తుందన్నారు. మహిళలను శిక్షణ ద్వారా సుశిక్షితులను చేసి హిందూ ధర్మ విలువలు, సత్సంగం, దేవాలయాలు, సామూహిక పూజలు, పండుగల నిర్వహణ, తదితర వైదిక క్రతువుల నిర్వహణలో నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

తెలంగాణచౌక్, మే 18: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులో జాప్యంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల మీద ఒత్తిడి తీసుకొస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న రూ.144 కోట్లను విడుదల చేయాలన్నారు. అలాగే బీసీ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.

'పోరెడ్డి' మృతి కళారంగానికి తీరని లోటు

హుజూరాబాద్ రూరల్, మే18: పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన సీనియర్ రంగస్థల నటుడు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మృతి కళారంగానికి తీరని లోటని తెలంగాణ రంగస్థల కళాకారుల సంఘం గౌరవాధ్యక్షుడు. కళారవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విష్ణుదాస్ గోపాల్ రావు పేర్కొన్నారు. ఈ నెల 17న అనారోగ్యంతో శ్రీనివాస్ రెడ్డి మృతి చెందగా, శనివారం పెద్దపాపయ్యపల్లి గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో గోపాల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి కళారంగానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాగ మయూరి సంస్థ అధ్యక్ష కార్యదర్శులు వెంపటి సదానందం, నటులు పాల్గొన్నారు.

సిరిసిల్ల ఆర్టీసీ డిపోలో 'హెల్త్ చాలెంజ్'

డిపోలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఉద్యోగులు

కలెక్టరేట్, మే 18: సిరిసిల్ల ఆర్టీసీ డిపోలో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో ఉద్యోగులందరికీ గ్రాండ్ హెల్త్ చాలెంజ్-2 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు శనివారం టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు ఈ నెల 18నుంచి 21 వరకు మూడు రోజులపాటు హెల్త్ చాలెంజ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ మనోహర్ వెల్లడించారు. ఉద్యోగులు విధిని ర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య సూత్రాలను డాక్టర్ తడుక సాయికుమార్ వివరించారు. క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా, మెడిటేషన్ చేయాలని సూచించారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ, ఉద్యోగులందరూ శని, ఆది, సోమవారాల్లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇక్కడ ట్రాఫిక్ ఇన్‌చార్జి ఎల్ సారయ్య, ఆఫీస్ సూపరింటెండెంట్ నక్క శ్రీనివాస్, మెకానికల్ సూపర్‌వైజర్ ఏకే ఖాన్, సేఫ్టీ వార్డెన్ ఎల్ఆర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, వెల్ఫేర్ బోర్డు సభ్యులు కే నర్సయ్య, జీ మల్లేశం, హెల్త్ వలంటీర్ బీ సునీత, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మాజీ ఎంపీపీ పెంటయ్య, నాయకులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

సిరిసిల్ల రూరల్, మే 18: తంగళ్లపల్లి మండలం భరత్‌నగర్‌లో రుద్రారపు చంద్రయ్య, జిల్లెల్లలో బచ్చపల్లి నర్సయ్య కుటుంబ సభ్యులను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు శనివారం పరామర్శించారు. చంద్రయ్య కుటుంబానికి ₹10వేలు, బచ్చపల్లి నర్సయ్య కుటుంబానికి ₹5వేలు అందించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, పీఏసీఎస్ చైర్మన్ కొడూరి భాస్కర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకట్రావు, నాయకులు పూసపల్లి సరస్వతి, మాట్ల మధు, పిట్ల నాగరాజు, అబ్బాడి అనిల్‌రెడ్డి, గుగ్గిళ్ల ఆంజనేయులుగౌడ్, తోట శంకర్, రాజు, అప్రోజ్, నరేశ్ ఉన్నారు.

చందుర్తి, మే 18: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అడ్డగట్ల మోహన్ సతీమణి అంబవ్వ, ఎన్గల్ ఫీల్డ్ అసిస్టెంట్ జోసెఫ్ తల్లి నర్సవ్వ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య శనివారం పరామర్శించారు. ఇక్కడ కో ఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్, మాజీ సర్పంచులు కమలాకర్‌రావు, దమ్మ ఆనంద్, నాయకులు అడ్డగట్ల నందు, మధు, నాయిని నాగరాజు, గనికంటి ప్రవీణ్, మాదాసు స్వామి, తదితరులు ఉన్నారు.

గడ్డివాము దగ్ధం

మంటలను ఆర్పివేస్తున్న అగ్నిమాపకశాఖ సిబ్బంది

చందుర్తి, మే 18: నర్సింగాపూర్‌లో శనివారం తెల్లవారుజామున బైరగోని అంజయ్య, కొలకాని మురళి, జగిత్యాల రాజు రైతులకు చెందిన గడ్డివాము దగ్ధమైంది. గ్రామస్తులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు యత్నించారు. సమాచారం మేరకు అగ్నిమాపక శాఖ అధికారులు అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. కాగా, ఘటనా స్థలాన్ని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీకాంత్ పరిశీలించారు. సుమారు రూ.30వేల నష్టం వాటిల్లిందని బాధిత రైతులు వాపోయారు

రోడ్డు ప్రమాదంలో గాయాలు

ఎల్లారెడ్డిపేట, మే 18: మండల కేంద్రంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కరికె తేజ తన తల్లి అనిత, అక్క తేజస్వినితో కలిసి తన బైక్‌పై సిరిసిల్లకు బయలుదేరాడు. ఈ క్రమంలో పాత బస్టాండ్ వద్ద నారాయణపూర్‌కు చెందిన ఓ యువకుడు జీప్‌తో ఢీకొట్టడంతో ముగ్గురు కిందపడిపోగా, తేజస్వినికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు. మిగతా ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి.

డీవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, కార్మికులు

యారన్ సబ్సిడీ యథావిధిగా చెల్లించాలి

సిరిసిల్ల రూరల్, మే 18: తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి శివారులోని టెక్స్‌టైల్ పార్క్‌లో కార్మికులకు గత ప్రభుత్వం అందించిన పదిశాతం యారన్ సబ్సిడీని యథావిధిగా చెల్లించాలని శనివారం టెక్స్‌టైల్ పార్క్ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పార్క్ ఏడీ డీవో మోహిజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, పార్క్ అధ్యక్షుడు కూచన శంకర్, జెల్